# తిరుమల వెంకటేశ్వరుని సన్నిధిలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి దంపతులు

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం తెల్లవారుజామున స్వామివారి ప్రత్యేక సేవలో సతీమణి శారదతో కలిసి ఎమ్మెల్యే మెగా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఎమ్మెల్యే దంపతులను ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. దర్శనం అనంతరం స్వామివారి ఆలయం వెలుపల ఆవరణలో ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అన్ని విధాలుగా బాగుండాలని, ముఖ్యంగా వనపర్తి జిల్లా, నియోజకవర్గ ప్రజలందరు బాగుండాలని ఆ దేవదేవుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు వారానికి నాలుగు సార్లు తెలంగాణ భక్తుల సౌకర్యార్థమై వారు రాసిన సిఫారసు లేఖలను ఆమోదించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలను సంతృప్త స్థాయిలో పరిపాలన సాగిస్తున్నదని అన్నారు. ముఖ్యంగా అన్నదాతల, అణగారిన వర్గాల కోసం, బీద ప్రజలు, మహిళలు, విద్యార్థులు శ్రేయస్సుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం కాలంగా




అనేక పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తుందని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన వెల్లడించారు.

# నూతన సంవత్సరంలో వ్యక్తిగత ప్రణాళికలు వేయండి

### గత సంవత్సరపు తప్పులను తరిమేయండి
### సమాజ శ్రేయస్సు కోసం కఠినంగా పనిచేయాలి
### దీవెనలు గాలిలోని దీపాలు
### గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** ఈ కొత్త సంవత్సరము వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఏలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా, ప్రభుత్వ పథకాలపై ఆశించకుండా, వారికి ఉన్న ఆదాయాన్ని బేరీజు వేసుకుని, ఆడంబరాలకు అట్టహాసాలనకు పక్కవారితో పందాలు వేసుకోకుండా విలాసవంతమైన జీవితాన్ని అనుభవించాలని అధిక పెట్టుబడులు అధిక ఖర్చులు చేయరాదని, ప్రణాళికాబద్ధంగా ఉన్నఆదాయాన్ని బట్టి జీవనశైలిని కొనసాగించాలని, మధ్యతరగతి వారు ఆరోగ్య భీమా వంటి వాటిపై పెట్టుబడులు పెట్టే ప్రణాళికలు వేసుకోవాలని, పోష కాహారం, పరిసరాల పరిశుభ్రత వంటి వాటిపై ఆరోగ్యకరమైన ఆలోచనలు కలిగి ఉండాలని వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, సామాజి కవేత్తలు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, న్యాయవ్యవస్థలు, మీడియా, పోలీసు, వ్యవస్థలు వ్యక్తిగత ప్రయోజనాల కొరకు కాకుండా సమాజ శ్రేయస్సు కోసం కఠినంగా పనిచేయాలని ఆయన అన్నారు. ప్రతి వ్యక్తి గాలి భూమి నీరు వృక్షాలను, జీవరాశుల ను తమ తమ దైవాలుగా భావించి బాధ్యతగా పరిరక్షించుకుంటే మనిషి సుఖమైన జీవితాన్ని భూమ్మీద స్వర్గాన్ని పొందవచ్చని, వీటిని కాపాడే దిశగా ఏనాడైతే ప్రభుత్వాలు ప్రజలు పనిచేస్తారో అప్పుడే ఇలాంటి కొత్త సంవత్సరాలు మన జీవితాలకు వెలుగును ఇస్తాయని నోటి ద్వారా ఒకరికి ఒకరు కొత్త సంవత్సరం వెలుగులు తేవాలని, దీవించే విధానం, గాలిలో దీపం పెట్టి దేవుడా దేవుడా అన్నట్టుందని, ఇలా విషస్సులు తెలియ జేసుకోవడం తెలియజేసుకున్నా ప్రయోజనం లేదని, నూతన సంవత్సర వేడుకలతో, మనము కులాల వారిగా మతాలవారీగా జరుపుకునే పండుగల కారణంగా కాలుష్యలే తప్ప మేలు జరిగేది ఏమీ ఉండదని, పండుగల వేల పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా ఈ నూతన సంవత్సరం నుంచి అందరం ప్రారంభిద్దామని ఆయన అన్నారు.

# మూడు వందల కోట్లతో అభివృద్ధి పనులు



### ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వం
### అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నా బీఆర్ఎస్ నేతలు
### రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని, అందరికీ 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని, ఇప్పటికే 25 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామన్నారు. అలాగే ఓవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు 500 బోనస్ కూడా ఇచ్చామన్నారు. ఇదంతా చేస్తూ ఉంటే సిగ్గు,బుద్ధి లేకుండా ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు అనడం విడ్డూరంగా అనిపిస్తుందని,

అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని, ప్రతి పనిని పారదర్శకతతో పనిచేస్తున్నామని, దావోసస్ కు వెళ్ళి కోట్ల నిధులు తీసుకువచ్చామన్నారు. విద్యాశాఖ విషయంలో పిల్లలకు 40 శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టామని,కొత్త బిల్డింగ్ లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా పనులు చేస్తున్నామన్నారు. ఓవైపు అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ నేతలకు కళ్ళు కనబడడం లేదని... చెవులు వినబడడం లేదా... అని ప్రశ్నించారు. కోల్ బెల్ట్ ప్రాంతాన్ని స్థానిక సంస్థల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. అభివృద్ధి విషయంలో ఆత్రుత పడుతుంటే మరోవైపు బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇష్టానుసారంగామాట్లాడుతూ.ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ,పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కొత్తగా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానికంగా ఉన్న మెడికల్ కాలేజీలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా రామగుండంలో త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తావని,పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సలహాలతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ఈ ప్రెస్ మీట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కె కె-5 గనిలో సర్వీస్ లింక్డ్ ప్రమోషన్లు



**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం జనవరి 1.:** మందమర్రి కె.కె-5 గని ఆవరణలో నిర్వహించిన కార్యక్రమం లో ఇన్చార్జి మేనేజర్, సిహెచ్.రమేష్ అధికారులకు, ఉద్యోగులకు, ముందుగా నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియ చేసారు. అలాగే ఉద్యోగులు అందరు వారి వారి వ్యక్తి గత జీవితంలో ని, లక్ష్యాలను, రక్షనతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు.

ఈ సందర్భంగా.. కె.కె-5 గనిలో సర్వీస్ లింక్డ్ ప్రమోషన్ ఆర్డర్లు,22 మంది ఉద్యోగులకు ఇన్చార్జి మేనేజర్ సి.హెచ్ రమేష్ అందచేసారు.ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, కెకె-5 పిట్ కార్యదర్శి,గాండ్ల సంపత్,జనరల్ షిఫ్ట్ ఇన్చార్జి జశ్వంత్, ఇంజనీర్ శ్రీనివాస్,షిఫ్ట్ అండర్ మేనేజర్ రవి, గని సంక్షేమ అధికారి కార్తీక్,మరియు మేనేజ్మెంట్ ట్రైనీ పర్సనల్ శ్రీమతి ఆకుల రవళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నూతన ఉత్సాహంతో ముందుకు సాగాలి

### - రెవరెండ్ వల్లూరి ప్రభాకర్



**అగ్నిధార న్యూస్ మంథని :** కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలు చేస్తూ నూతన ఉజ్జీవముతో ముందుకు సాగాలని రెవరెండ్ వల్లూరి ప్రభాకర్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరం ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కొత్త సంవత్సరంలో దేవుడు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే విధంగా ప్రతిరోజు బైబిల్ చదువుతూ ప్రార్థనలు చేస్తూ రోజురోజుకు ఆత్మీయంగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర వాగ్దానాలను ప్రార్థనాపూర్వకంగా స్వీకరించారు. నూతన సంవత్సర కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సహా పంక్తి భోజనాలు చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దూడ మహేష్, మంథని మార్క్, అజ్మీరా దయారాజ్, కలువల సమూయేలు, గద్దల రాజేష్, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, ఈర్ల సదానందం, దాసరి సదానందం, రామగిరి కుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న కు నివాళులు అర్పించిన మాజీ మంత్రి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా ::** వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ శివన్న సతీమణి కీర్తిశేషులు ప్రసన్న దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి గృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

మాజీ మంత్రి వెంట సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరావు, రఘువర్ధన్ రెడ్డి , జిల్లా గొర్ల కాపారుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి, వనపర్తి మండల అధ్యక్షులు కె మాణిక్యం శేఖర్ నాయక్ ధర్మ నాయక్, జాత్రు నాయక్, నాయకులు మాధవరెడ్డి, నరేష్, శంఖర్ నాయక్, సంపత్ కుమార్ రెడ్డి, చిట్యాల రాము, కారణాకర్, రాంచందర్, మనీష్, గ్రామాధ్యక్షులు వెంకటేష్, గోవిందా రాజు, నక్క రాములు,మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎం. జి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం.



**అగ్నిధార న్యూస్ కమన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన ఎం. జి యూత్ సభ్యులు దోనికేనా అఖిల్ ఆధ్వర్యంలో అన్నదానం చేసినారు, నూతన సంవత్సరా%శీ% పురస్కరించుకొని కమాన్ పూర్, రత్నపూర్, గోదావరిఖని, రామగుండము,మంచిర్యాల లో అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ పాల్గొని అన్నదానం ప్యాకెట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దోనికేనా అఖిల్,మాదాసు విజయ్,కొంకటి రవి కుమార్ కొల్లూరి అశోక్, కండె రాజేష్, టెక్కం మహేష్, కురిమిండ్ల ప్రశాంత్, అసం ప్రశాంత్, కోడిపాక చంటి, కందులవేంకి,సుతారి అశోక్, ఉప్పు శ్రీనివాస్, పెండ్యాల ఓదెలు చీకటి అంజి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# డి జే ఎఫ్ ఆధ్వర్యంలో.. చలో కరీంనగర్ కార్యక్రమం




**అగ్ని ధార న్యూస్. మందమర్రి జనవరి 1. :** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి మున్సిపాలిటీ పట్టణ మండల, డీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ... డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ చలో కరీంనగర్ పోస్టర్ ఆవిష్కరణ, కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, మోకనపల్లి బద్రి పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో విలేకరులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ... అదేవిధంగా జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు. 1. జర్నలిస్టుల ఇంటి నిర్మాణం కొరకు 200 గజాల ప్రభుత్వ స్థలము,2. జర్నలిస్టుల పిల్లలకు కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలలో ఉచిత విద్య ,3.సమాజ శ్రేయస్సు కొరకు అహర్నిశలు కృషి చేస్తు.. ఎలాంటి జీతభత్యాలు లేకుండా నిస్వార్థంగా పనిచేస్తున్న క్రమంలో ఆరోగ్యం క్షీణిస్తుంది కాబట్టి, ఉచిత వైద్యం అందాలనే నినాదంతో... ప్రస్తుత అధికార పార్టీకి తెలియజేయడం కొరకు ,ఉద్యమాల పోరుగడ్డ, డీజేఎఫ్ పురిటిగడ్డ కరీంనగర్ జిల్లాలో.. నిర్వహించుకునే, ఈ బ్రహ్మాండమైన కార్యక్రమానికి ,ప్రజా సమస్యలపైనే కాదు,మా విలేకరుల సమస్యలు కూడా ముఖ్యమేనని, మనకోసం పోరాడే ఉద్యమమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ కార్యక్రమంలో.. ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా డి జె ఎఫ్ జనరల్ సెక్రటరీ బర్ల తిరుపతి, జిల్లా ట్రెజరీ చొప్పదండి జనార్ధన్ అదేవిధంగా, బెల్లంపల్లి జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# ధర్మారంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**అగ్నిధార న్యూస్ మంథని :**మంథని మండలం ధర్మారం గ్రామంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ సంఘ పెద్దలు కొయ్యల కృష్ణస్వామి, కొయ్యల హనుమంతు కొయ్యల దేవేందర్, రాజేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

